రోజు కూడా (ఇతరులకు) అన్నం పెట్టడం.

يَتِيمًا ذَا مَقْرَبَةٍ ۝١٥

**15**. సమీప అనాథునికి గానీ;

أَوْ مِسْكِينًا ذَا مَتْرَبَةٍ ۝١٦

**16**. లేక, దిక్కులేని నిరుపేదకు గానీ![1]

ثُمَّ كَانَ مِنَ الَّذِينَ آمَنُوا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ ۝١٧

**17**. మరియు విశ్వసించి, సహనాన్ని బోధించే వారిలో![2] మరియు కరుణను ఒకరి కొకరు బోధించుకునే వారిలో చేరిపోవడం.

أُولَٰئِكَ أَصْحَابُ الْمَيْمَنَةِ ۝١٨

**18**. ఇలాంటి వారే కుడిపక్షం వారు.[3]

وَالَّذِينَ كَفَرُوا بِآيَاتِنَا هُمْ أَصْحَابُ الْمَشْأَمَةِ ۝١٩

**19**. ఇక మా సందేశాలను తిరస్కరించిన వారు, ఎడమ పక్షానికి చెందిన వారు.

عَلَيْهِمْ نَارٌ مُّؤْصَدَةٌ ۝٢٠

**20**. వారిని నరకాగ్ని చుట్టుకుంటుంది.[4]

## 91. సూరహ్ అష్-షమ్స్

## سورة الشمس

అష్-షమ్స్: The Sun, సూర్యుడు. ఈ పదం **మొదటి ఆయత్‌**లో ఉంది. ఇది సూరహ్ అల్-ఖద్ర్ (97) తరువాత అవతరింపజేయబడింది. మొదటి మక్కా కాలపు సూరహ్. పరలోక జీవితానికి భయపడనివారికి భయంకరమైన పర్యవసానం ఉంటుందని ఈ సూరహ్ తెలుపుతుంది. ఇందులో **15 ఆయతులు** ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

وَالشَّمْسِ وَضُحَاهَا ۝١

**1**. సూర్యుని మరియు దాని ఎండ సాక్షిగా![5]

وَالْقَمَرِ إِذَا تَلَاهَا ۝٢

**2**. దాని వెనుక వచ్చే చంద్రుని సాక్షిగా!

وَالنَّهَارِ إِذَا جَلَّاهَا ۝٣

**3**. ప్రకాశించే పగటి సాక్షిగా!

وَاللَّيْلِ إِذَا يَغْشَاهَا ۝٤

**4**. దానిని క్రమ్ముకొనే, రాత్రి సాక్షిగా!

---

**1**. జా'-మత్‌రబతున్: మట్టిపై పడిఉండే పేదవాడు. ఎవడికైతే ఇల్లుఉండదో!

**2**. అతడు విశ్వాసి అయిఉంటేనే, చేసిన పుణ్యాల ఫలితం దొరుకుతుంది లేకపోతే పరలోకంలో అవి వృథా అయిపోతాయి.

**3**. చూడండి, 74:39 మరియు 56:8, 9, 27, 41.

**4**. ము'సదతున్: ము'గ్‌లఖతున్, అంటే చుట్టుకుంటుంది. చూడండి, 104:6-8.

**5**. 'దు'హా'హా: సూర్యుని ప్రకాశవంతమైన వెలుగు.

وَالسَّمَآءِ وَمَا بَنٰىهَا ۝

**5**. ఆకాశం మరియు దానిని నిర్మించిన ఆయన (అల్లాహ్) సాక్షిగా!

وَالْاَرْضِ وَمَا طَحٰىهَا ۝

**6**. భూమి మరియు దానిని విస్తరింపజేసిన ఆయన సాక్షిగా!

وَنَفْسٍ وَّمَا سَوّٰىهَا ۝

**7**. మానవ ఆత్మ మరియు దానిని తీర్చిదిద్దిన ఆయన సాక్షిగా![1]

فَاَلْهَمَهَا فُجُوْرَهَا وَتَقْوٰىهَا ۝

**8**. ఆ తరువాత ఆయనే దానికి దుష్టతనాన్ని మరియు దైవభీతిని తెలియజేశాడు.[2]

قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ۝

**9**. వాస్తవానికి తన ఆత్మను శుద్ధపరచుకున్న వాడే సఫలుడవుతాడు.

وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا ۝

**10**. మరియు వాస్తవానికి దానిని అణగ ద్రొక్కిన వాడే విఫలుడవుతాడు.[3]

كَذَّبَتْ ثَمُوْدُ بِطَغْوٰىهَا ۝

**11**. స'మూద్ జాతి తలబిరుసుతనంతో (ప్రవక్తను) అసత్యవాదుడని తిరస్కరించింది;[4]

اِذِ انْۢبَعَثَ اَشْقٰىهَا ۝

**12**. తమలోని పరమదుష్టుడు (ఆ దుష్కార్యం చేయటానికి) లేచినప్పుడు.

فَقَالَ لَهُمْ رَسُوْلُ اللّٰهِ نَاقَةَ اللّٰهِ وَسُقْيٰهَا ۝

**13**. అల్లాహ్ సందేశహరుడు ('సాలి'హ్) వారితో: "ఈ ఆడఒంటె అల్లాహ్‌కు చెందింది. కాబట్టి దీనిని (నీళ్ళు) త్రాగనివ్వండి!" అని అన్నాడు.

فَكَذَّبُوْهُ فَعَقَرُوْهَا ۙ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُمْ بِذَنْۢبِهِمْ فَسَوّٰىهَا ۝

**14**. అయినా వారు అతని ('సాలి'హ్) మాటను అబద్ధమని తిరస్కరించారు. మరియు దాని (ఆ ఒంటె) వెనకమోకాలిసరాన్నికోసి, కుంటిదాన్నిచేసి చంపారు.[5] కాబట్టి వారి ప్రభువు వారి పాపానికి

---

1. చూడండి, 87:2.
2. ఫుజూరహా వ తఖ్వాహా: అంటే మంచిచెడులు, అనే అర్థం కూడా వస్తుంది, చూడండి, ఇబ్నె-కసీ'ర్.
3. దస్సా: దాచిపెట్టడం, అణగద్రొక్కటం ఎవడైతే తన ఆత్మను అణగద్రొక్కాడో!
4. 'తు'గ్‌యానన్: తలబిరుసుతనం. తలబిరుసుతనంలో వారు తమ ప్రవక్త అబద్ధీకుడని తిరస్కరించారు. స'మూద్ జాతి వారి గాథ కోసం చూడండి, 7:73-79.
5. దీని తాత్పర్యం ఏమిటంటే ఒక సమాజంలో ఏ ఒక్కడు గానీ, లేక కొందరు గానీ దుష్టపనులు చేస్తున్నప్పుడు ఇతరులు వారిని ఆపకుండా, దానిని సమ్మతిస్తే, ఆ సమాజం వారంతా దోషులే.

పర్యవసానంగా వారి మీద మహా విపత్తును పంపి వారందరినీ నాశనంచేశాడు.

15. మరియు ఆయన (అల్లాహ్)కు దాని పర్యవసానాన్ని గురించి భయం లేదు![1]

وَلَا يَخَافُ عُقْبٰهَا ۝١٥

## 92. సూరహ్ అల్-లైల్

سُوْرَةُ اللَّيْلِ

అల్-లైల్: The Night, రాత్రి, దీనిపేరు మొదటి ఆయత్నుండి తీసుకోబడింది. అవతరణాక్రమంలో బహుశా ఇది తొమ్మిదవ మక్కా సూరహ్. ఇందులో 21 ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

1. క్రమ్ముకొనే రాత్రి సాక్షిగా!

وَالَّيْلِ اِذَا يَغْشٰى ۝١

2. ప్రకాశించే పగటి సాక్షిగా!

وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ۝٢

3. మరియు మగ మరియు ఆడ (జాతులను) సృష్టించిన ఆయన (అల్లాహ్) సాక్షిగా!

وَمَا خَلَقَ الذَّكَرَ وَالْاُنْثٰٓى ۝٣

4. వాస్తవానికి, మీ ప్రయత్నాలు నానా విధాలుగా ఉన్నాయి;[2]

اِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ۝٤

5. కాని ఎవడైతే (దాన ధర్మాలు) చేస్తూ దైవభీతి కలిగిఉంటాడో!

فَاَمَّا مَنْ اَعْطٰى وَاتَّقٰى ۝٥

6. మరియు మంచిని నమ్ముతాడో![3]

وَصَدَّقَ بِالْحُسْنٰى ۝٦

7. అతనికి మేము మేలుకొరకు దారిని సులభం చేస్తాము.[4]

فَسَنُيَسِّرُهٗ لِلْيُسْرٰى ۝٧

---

వారందరూ శిక్షార్హులే! కాబట్టి వారందరూ నాశనం చేయబడ్డారు.

1. ఏదైన ఇతర గొప్ప శక్తి ప్రతీకారం తీసుకుంటుందేమోనన్న భయం అల్లాహ్ (సు.తా.)కు లేదు. ఆయన (సు.తా.)కు సరిసమానమైన, లేక ఆయన (సు.తా.) కంటే పెద్దశక్తి అనేది ఏదీ లేదు. ఆయన (సు.తా.) మీద ఎవ్వరూ ప్రతికారం తీర్చుకోలేరు.

2. చూడండి, 91:8.

3. వ్యాఖ్యాతల అభిప్రాయంలో ఈ ఆయత్ అబూబక్ర్ 'సిద్దీఖ్ (ర'ది.'అ.)ను గురించి అవతరింపజేయబడింది. అతను ఆరుమంది బానిసలకు స్వాతంత్ర్యం ఇప్పించారు. వారు తమ ముష్రిక్ నాయకుల విపరీత బాధలకు గురిఅయి ఉండిరి. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

4. చూడండి, 87:8.